## రాష్ట్రంలో కాంగ్రెస్ నేతలకు అలాంటి పరిస్థితి ఉంది..

మొదటి పేజి తరువాయి

కాగజ్ నగర్‌లో బీఆర్ఎస్‌ను బలోపేతం చేశామని అన్నారు. కాగజ్‌గర్ పేపర్ మిల్లును తెరిపించేందుకు అన్ని రకాలుగా ప్రయత్నం చేశానని గుర్తుచేశారు. కేసీఆర్‌తోనే బహుజనుల అభివృద్ధి జరుగుతుందని ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ నమ్మారని తెలిపారు. 8మంది చొప్పున కాంగ్రెస్, బీజేపీ ఎంపీలు తెలంగాణ నుంచి గెలిచిన కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్‌లో రాష్ట్రానికి తెచ్చింది శూన్యమని విమర్శించారు. పాలమూరు రంగారెడ్డి ఎత్తిపోతల పథకానికి జాతీయ హోదా ఇవ్వలేమని చెప్పినా.. ఒక్క కాంగ్రెస్, బీజేపీ ఎంపీలు ఎందుకు నోరు మెదపలేదని నిలదీశారు. లోక్‌సభలో తాము ఉండుంటే కేంద్ర ప్రభుత్వంపై కోట్లాడే వారమని కేటీఆర్ తెలిపారు.

## ఢిల్లీ ఎన్నికల ఫలితాలు రేవంత్ రెడ్డికి గుణపాఠం

### అవినీతి సామ్రాజ్యం హస్తినలో కూలింది: ఎంపీ డీకే అరుణ

మొదటి పేజి తరువాయి

ఢిల్లీ ఎన్నికల ఫలితాలు తెలంగాణ రాజకీయాలను ప్రభావితం చేయబోతున్నాయని మహబూబ్‌నగర్ ఎంపీ డీకే అరుణ తెలిపారు. 27 ఏళ్ల తర్వాత అవినీతి సామ్రాజ్యం హస్తినలో కూలిందని అన్నారు. మార్పు కోసమే ఢిల్లీ ప్రజలు బీజేపీని ఆదరించారని ఉద్ఘాటించారు. తాను ఢిల్లీలో పలు ప్రాంతాల్లో ఎన్నికల ప్రచారంలో పాల్గొన్నానని తెలిపారు. దేశ రాజధానిలో మంచినీళ్లు దొరికే పరిస్థితి లేదని ఆవేదన వ్యక్తం చేశారు. తెలంగాణ బీజేపీ అధ్యక్ష రేసులో తాను ఉండొచ్చని.. అది హై కమండ్ నిర్ణయమని చెప్పారు. రేవంత్ రెడ్డికి లోకల్ బాడి ఎన్నికల భయం పట్టుకుందని విమర్శించారు. అందుకే ముందు జెడ్పీటీసీ, ఎంపీటీసీ ఎన్నికలు తర్వాత సర్పంచ్ ఎన్నికలు అంటున్నారని అన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి గుణపాఠం ఎదురు అవుతోందని ఎంపీ డీకే అరుణ పేర్కొన్నారు.

## రాష్ట్రంలో బీఆర్ఎస్‌కు అనుకూలమైన వాతావరణం ఉంది: కేటీఆర్

మొదటి పేజి తరువాయి

బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. వికారాబాద్ జిల్లా నాయకులు, కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడుతూ, రాబోయే పది, పదిహేను రోజుల్లో స్థానిక సంస్థల ఎన్నికల నోటిఫికేషన్ వచ్చే అవకాశం ఉందని తెలిపారు. వికారాబాద్‌లో ఆరు జెడ్పీటీసీ స్థానాలు ఉన్నాయని, గెలిచే అవకాశాలున్న అభ్యర్థులకే టిక్కెట్లు ఇస్తామని ఆయన స్పష్టం చేశారు. ఎవరికి టిక్కెట్ ఇచ్చినా పార్టీలోని వారంతా ఐక్యంగా పనిచేయాలని ఆయన పిలుపునిచ్చారు. బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు సమిష్టిగా పనిచేయాలని, అలా చేయని పక్షంలో నష్టపోయేది మనమేనని ఆయన అన్నారు. లేకుంటే మనమే నష్టపోతామని అన్నారు. బీఆర్ఎస్ ప్రస్తుతం ప్రతిపక్షంలో ఉన్నప్పటికీ ప్రజల హృదయాల్లో నిలిచిపోయిందని ఆయన పేర్కొన్నారు. తెలంగాణ నుండి ఎన్నికైన ఎనిమిది మంది కాంగ్రెస్ ఎంపీలు, ఎనిమిది మంది బీజేపీ ఎంపీలు రాష్ట్రానికి సాధించింది శూన్యమని ఆయన విమర్శించారు.

## ఢిల్లీ ఎన్నికల ఫలితాలు.. రాహుల్‌పై కేటీఆర్ మాస్ సెటైర్లు

### బీజేపీని గెలిపించిన రాహుల్‌కి కంగ్రాట్స్ అంటూ కేటీఆర్ ఎద్దేవా చేశారు. రేవంత్ ప్రభుత్వంపై ఫైర్

మొదటి పేజి తరువాయి

"తొలి గండం దాటితే తొంభై ఏళ్ల ఆయుష్షు అని పెద్దల మాట. అల్లుని కంపెనీల కోసం అదానీ పరిశ్రమల కోసం అన్నదమ్ముల ఆస్తుల పెంపు కోసం ఢిల్లీకి మూటల చేరవేత కోసం పేదల భూములు లాక్కునేందుకు కాంగ్రెస్ సర్కార్ కుట్రలను ఎదుర్కొని లాఠీల దెబ్బలు తిని, చేతులకు బేడీలు వేసుకొని, నెలలపాటు చెరసాలల పాలైనా భూములను చెరబట్టడంలో మాత్రం రేవంత్ ప్రభుత్వం పట్టువదలడం లేదు. పట్నంలో పేదల గూళ్లు, ఉపాధి కేంద్రాలు పాలడబ్బాలు, చెప్పుల దుకాణాలు… పల్లెల్లో పేదల భూములు పల్లెల్లో గరీబోళ్ల ఇండ్లు పంటపొలాలు, పచ్చని పైర్లలో రేవంత్ అధికారుల స్వైర విహారం… కాదేది అణచివేతకు అనర్హం కాదన్నట్టు.. తెలంగాణలో సాగుతున్న కాంగ్రెస్ పాలన. పదేళ్లు ప్రశాంతంగా ఉన్న తెలంగాణలో ఏడాది కాలంగా ఏం జరుగుతున్నదో తెలియని పరిస్థితి.. దినదిన గండంగా తెలంగాణం. ఎట్లుండే తెలంగాణ.. ఎట్లాయే తెలంగాణ" అని కాంగ్రెస్‌పై కేటీఆర్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు.

## బీజేపీ కేంద్ర కార్యాలయం వద్ద మోదీకి ఘనస్వాగతం

మొదటి పేజి తరువాయి

ఈ విజయోత్సవాల్లో పాల్గొనేందుకు ప్రధాని నరేంద్ర మోదీ కొద్దిసేపటి క్రితమే బీజేపీ ప్రధాన కార్యాలయానికి చేరుకున్నారు. అప్పటికే అక్కడికి చేరుకున్న వేలాది బీజేపీ కార్యకర్తలు, నేతలు ప్రధాని మోదీకి ఘనస్వాగతం పలికారు. మోదీ వెంట కేంద్రమంత్రులు, బీజేపీ అగ్రనేతలు అమిత్ షా, జేపీ నడ్డా కూడా వచ్చారు. ప్రధాని మోదీని గజమాలతో సత్కరించారు. ఇక, ఈ ఎన్నికల్లో గెలిచిన బీజేపీ అభ్యర్థులను మోదీ అభినందించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో కార్యకర్తలు మోదీ నినాదాలతో హోరెత్తించారు.

## తెలంగాణలో కొత్త రేషన్ కార్డులకు ఎన్నికల సంఘం బ్రేక్

మొదటి పేజి తరువాయి

తెలంగాణ కొత్త రేషన్ కార్డుల దరఖాస్తులకు కేంద్ర ఎన్నికల సంఘం బ్రేక్ వేసింది. కొత్త రేషన్ కార్డుల కోసం మీసేవ కేంద్రాల్లో దరఖాస్తు చేసుకోవాలని ప్రభుత్వం శుక్రవారం ప్రకటించింది. కానీ ఈరోజు రేషన్ కార్డుల దరఖాస్తులపై ఎన్నికల సంఘం కీలక నిర్ణయం తీసుకుంది. తెలంగాణలో ఎమ్మెల్సీ ఎన్నికల కోడ్ అమల్లో ఉన్న నేపథ్యంలో దరఖాస్తులను నిలిపివేసింది. కొత్త రేషన్ కార్డులు, మార్పులు, చేర్పుల దరఖాస్తు ప్రక్రియను తక్షణమే నిలిపివేయాలని ప్రభుత్వానికి ఈసీ ఆదేశాలు జారీ చేసింది. తెలంగాణలో కొత్త రేషన్ కార్డుల కోసం గ్రామసభల్లో దరఖాస్తు చేసుకోని వారు మీ సేవ కేంద్రాల్లో దరఖాస్తు చేసుకోవచ్చని ప్రభుత్వం నిన్న శుభవార్త చెప్పింది. రేషన్ కార్డులు కలిగి ఉన్న వారు కూడా మీసేవ కేంద్రాల్లో మార్పులు, చేర్పులు చేసుకోవచ్చని తెలిపింది. ఈ మేరకు వెసులుబాటు కల్పిస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. కానీ ఎన్నికల కోడ్ అమల్లో ఉన్నందున రేషన్ కార్డు దరఖాస్తుల స్వీకరణ ప్రక్రియకు బ్రేక్ వేస్తున్నట్లు ఎన్నికల సంఘం తెలిపింది.

## టీమిండియా, ఇంగ్లండ్ వన్డే సిరీస్

ఆడని సంగతి తెలిసిందే. కోహ్లీ మోకాలి నొప్పితో బాధపడుతున్నందున అతడిని తుది జట్టుకు ఎంపిక చేయలేదని కెప్టెన్ రోహిత్ శర్మ వెల్లడించాడు. రేపు (ఫిబ్రవరి 9) టీమిండియా-ఇంగ్లండ్ మధ్య రెండో వన్డే జరగనున్న నేపథ్యంలో… కోహ్లీ ఫ్యాన్స్ కు బ్యాటింగ్ కోచ్ సితాంశు కోటక్ శుభవార్త చెప్పాడు. కోహ్లీ మ్యాచ్ ఫిట్ నెస్ తో ఉన్నాడని, ప్రాక్టీసు సెషన్ కు కూడా వచ్చాడని, ఎలాంటి ఇబ్బంది లేకుండా ఆడాడని వెల్లడించాడు. కోహ్లీ రెండో వన్డేలో బరిలో దిగే అవకాశాలున్నాయని అన్నాడు. ఇక, కోహ్లీ టీమ్ లోకి వస్తే యశస్వి జైస్వాల్, శ్రేయాస్ అయ్యర్ లలో ఎవరిని జట్టు నుంచి తొలగిస్తారన్న ప్రశ్నకు మాత్రం సితాంశు కోటక్ సమాధానం దాటవేశాడు. ఆ విషయం కెప్టెన్ రోహిత్ శర్మ, ప్రధాన కోచ్ గౌతమ్ గంభీర్ చూసుకుంటారని… దీనిపై తాను మాట్లాడలేనని వెల్లడించాడు.

## ఏపీ పునర్వ్యవస్థీకరణ చట్టం 2014పై కేంద్రమంత్రితో చర్చించిన డిప్యూటీ సీఎం..

హైదరాబాద్: కేంద్ర ఆర్థికమంత్రి నిర్మలా సీతారామన్ తెలంగాణ డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మర్యాదపూర్వకంగా కలిశారు. కేంద్ర ఆర్థికమంత్రిని ఢిల్లీ సఫ్దర్ జంగ్ రోడ్డులోని ఆమె అధికారిక నివాసంలో డిప్యూటీ సీఎం కలిశారు. తెలంగాణ రాష్ట్రానికి కేంద్రం నుంచి రావాల్సిన నిధులను వెంటనే విడుదల చేయాలని భట్టి విజ్ఞప్తి చేశారు. గతంలోనూ ఈ అంశాలకు సంబంధించి కేంద్రానికి రాసిన లేఖలను సైతం నిర్మలా సీతారామన్‌కు అందజేశారు.అలాగే ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ విభజన చట్టంలోని పలు అంశాలపైనా చర్చ జరిగింది. వివిధ కార్పొరేషన్ల ఋణ పునర్వ్యవస్థీకరణపై ఆర్థిక సంస్థలకు మార్గదర్శకాలు జారీ చేయాల్సిందిగా కేంద్ర మంత్రి నిర్మలా సీతారామన్‌ని భట్టి కోరారు. తెలంగాణ ప్రభుత్వానికి ఏపీ ప్రభుత్వం చెల్లించాల్సిన రూ.408.40 కోట్లు తిరిగి చెల్లించేలా పనులు వేగవంతం చేయాలని విజ్ఞప్తి చేశారు. ఆంధ్రప్రదేశ్ పునర్వ్యవస్థీకరణ చట్టం 2014 విభాగం 94(2) ప్రకారం, వెనకబాటు జిల్లాల కోసం తెలంగాణకు ప్రత్యేక సహాయ నిధి విడుదల చేయాలని భట్టి కోరారు. ఆంధ్రప్రదేశ్ పునర్వ్యవస్థీకరణ చట్టం 2014లోని విభాగం 56(2) ప్రకారం, రూ.208.24 కోట్లు తెలంగాణకు తిరిగి చెల్లించాలని విజ్ఞప్తి చేశారు. ఆంధ్రప్రదేశ్ పవర్ ఫైనాన్స్ కార్పొరేషన్ నుంచి తెలంగాణ పవర్ ఫైనాన్స్ కార్పొరేషన్‌కు కేటాయించిన అదనపు బాధ్యత మేరకు రావాల్సిన మొత్తానికి సంబంధించిన అంశంపైనా చర్చ సాగింది. ఆంధ్రప్రదేశ్ పునర్వ్యవస్థీకరణ చట్టం 2014 కింద నిధుల బదిలీ కోరుతూ కేంద్రమంత్రికి డిప్యూటీ సీఎం విజ్ఞప్తి చేశారు. ఆంధ్రప్రదేశ్, తెలంగాణ పవర్ యుటిలిటీల మధ్య పెండింగ్‌లో ఉన్న బకాయిల పరిష్కారం చేయాలని కోరారు. 2014-15 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి కేంద్రం నుంచి ప్రాయోజిత పథకాల నిధుల విడుదలలో జరిగిన కేటాయింపు పొరపాటును సరిచేయాలని విజ్ఞప్తి చేశారు. డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క వెంట స్పెషల్ చీఫ్ సెక్రటరీ రామకృష్ణారావు, రెసిడెంట్ కమిషనర్ గౌరవ్ ఉప్పల్, ఎంపీలు మల్లు రవి, చామల కిరణ్ కుమార్ రెడ్డి, బలరాం నాయక్ తదితరులు ఉన్నారు.



## ఢిల్లీ ఎన్నికల్లో బీజేపీ ఘనవిజయం..

# పవన్ కల్యాణ్ రియాక్షన్ ఇదే..

మొదటి పేజి తరువాయి

అమరావతి: ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీ విజయం వైపు పరుగులు పెడుతోంది. రెండుసార్లు అధికారం చేజిక్కించుకున్న ఆమ్ ఆద్మీ పార్టీ అధినేత కేజ్రీవాల్ సహా ఆ పార్టీ నేతలు ఘోరంగా ఓటమి పాలయ్యారు. కాంగ్రెస్ పార్టీ సైతం చతికలపడిపోయింది. దీంతో బీజేపీ విజయం దాదాపు ఖరారయ్యింది. 27 ఏళ్ల తర్వాత ఢిల్లీ గద్దపై కాషాయం పార్టీ విజయ ఢంకా మోగించడంతో ఎన్డీయే శ్రేణులు దేశవ్యాప్తంగా పెద్దఎత్తున సంబరాలు చేసుకుంటున్నారు. వివిధ పార్టీల నేతలు, ప్రముఖులు బీజేపీ కూటమికి శుభాకాంక్షలు తెలుపుతూ సంతోషం వ్యక్తం చేస్తున్నారు. ఈ నేపథ్యంలోనే ప్రధాని నరేంద్ర మోదీ, కూటమి పార్టీలకు ఆంధ్రప్రదేశ్ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ మాట్లాడుతూ.."2047 నాటికి భారత్ అభివృద్ధి చెందిన దేశంగా నిలిచేలా ప్రధానమంత్రి నరేంద్ర మోదీ చిత్తశుద్ధితో పరిపాలన సాగిస్తున్నారు. సంక్షేమాన్ని విస్మరించని అభివృద్ధి కార్యక్రమాలతో దేశ ఆర్థిక వ్యవస్థకు జవసత్వాలు ఇస్తున్నారు. ప్రధాని మోదీ నిర్దేశించిన లక్ష్యాన్ని అందుకోవడంలో దేశ రాజధాని ఢిల్లీ పాత్ర అత్యంత కీలకం. ఈ తరుణంలో ఢిల్లీ శాసనసభ ఎన్నికల్లో బీజేపీ కూటమి ఘన విజయం సాధించడం స్వాగతించదగ్గ పరిణామం. డబుల్ ఇంజన్ సర్కార్ ద్వారా దేశ రాజధానిలో సమ్మిళిత అభివృద్ధి, సంక్షేమం క్షేత్రస్థాయికి చేరతాయి. ఢిల్లీ అభివృద్ధికి, ఆ రాష్ట్ర ప్రజల శ్రేయస్సు, సంక్షేమం కోసం వికసిత సంకల్ప్ పత్రం ద్వారా బీజేపీ ఇచ్చిన హామీలు ప్రజల మెప్పు పొందాయి. ప్రధాని మోదీపై ఢిల్లీ ప్రజలు ఉంచిన విశ్వాసానికి ప్రతీక అక్కడి ఘన విజయం. ఆర్థిక అవకతవకలకు ఆస్కారం లేకుండా సంక్షేమ పథకాల అమలు, పరిపాలన సాగుతాయని అక్కడి ఢిల్లీ ప్రజలు విశ్వసించారు. దేశ రాజధాని ప్రజల ఆకాంక్షలను కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షా




అర్థం చేసుకున్నారు. ఆయన రాజకీయ అనుభవం, చాతుర్యం సత్ఫలితాలను ఇచ్చాయి. కేంద్ర ఆరోగ్య శాఖ మంత్రి, బీజేపీ జాతీయ అధ్యక్షుడు జె.పి.నడ్డా కూటమిని ముందుకు తీసుకెళ్లడంలో సఫలీకృతులయ్యారు. ఢిల్లీ శాసనసభ ఎన్నికల్లో విజయానికి కారకులైన వారందరికీ హృదయపూర్వక అభినందనలు" తెలిపారు.

# ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల ఫలితాలపై చంద్రబాబు స్పందన

చంద్రబాబు పేర్కొన్నారు. ఇటువంటి కొందరు నేతల వల్ల రాజకీయ కాలుష్యం పెరుగుతోందని వ్యాఖ్యానించారు. ఆమ్ ఆద్మీ పార్టీ పాలనలో ఢిల్లీలో ఎక్కడ చూసినా చెత్త పేరుకుపోయిందని అన్నారు. కొన్ని విధానాలవల్ల ఢిల్లీ అత్యంత కాలుష్య నగరంగా మారిందని తెలిపారు. ఒకప్పుడు పంజాబ్ రాష్ట్రానికి అన్ని రంగాల్లో మంచి పేరుండేదని, ఇవాళ పంజాబ్ అంటే డ్రగ్స్ గుర్తుకువస్తున్నాయని చంద్రబాబు విమర్శించారు. ఇటు, ఏపీలో వైసీపీ పాలనలో మద్యం మాఫియా తయారైందని ఆరోపించారు. ఏపీలో, ఢిల్లీలో అమలు చేసిన పాలసీలకు విజయం దక్కలేదని స్పష్టం చేశారు. ఏపీలోనూ, ఢిల్లీలోనూ ప్రజల ఆకాంక్షలను పట్టించుకోలేదని, ఓటేసిన పాపానికి ప్రజల భవిష్యత్తును కాటేశారని, ప్రజల అవకాశాలను పూర్తిగా నాశనం చేశారని చంద్రబాబు వ్యాఖ్యానించారు. సంపద సృష్టించలేని, ప్రభుత్వానికి ఆదాయం పెంచలేని నేతలు ఎందుకు? అని ప్రశ్నించారు.




ప్రజల జీవన ప్రమాణాలు, తలసరి ఆదాయం పెరుగుతూ ఉండాలని… కానీ ఏపీ, ఢిల్లీలో ఈ అంశాలు తిరోమగనం చెందాయని అన్నారు. అయితే… ఏపీ, ఢిల్లీ ప్రజలు తప్పు తెలుసుకుని కష్టాల నుంచి బయటపడ్డారని చంద్రబాబు వెల్లడించారు. గుజరాత్ లో సుస్థిర పాలన కారణంగా వృద్ధి రేటు బాగా పెరిగిందని తెలిపారు. చాలా రాష్ట్రాలను దాటుకుని గుజరాత్ లో తలసరి ఆదాయం పెరిగిందని అన్నారు. మోదీ విధానాలు సరైనవని ప్రజలు నమ్ముతున్నారని, గుజరాత్ లో మోదీ తెచ్చిన విధానాలు అత్యుత్తమ ఫలితాలు ఇచ్చాయని తెలిపారు.

## బీజేపీ ఘన విజయం..

# తెలుగు రాష్ట్రాల రాజకీయ ప్రముఖుల రియాక్షన్..

మొదటి పేజి తరువాయి

ప్రధాని నరేంద్రమోదీ పట్ల ఆ రాష్ట్ర ప్రజలకు ఉన్న అచంచల విశ్వాసానికి నిదర్శనమని ఏపీ వైద్య, ఆరోగ్యశాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ అన్నారు. ఈ ఎన్నికల్లో కూటమి తరఫున ప్రచారం చేసి విజయంలో ముఖ్య పాత్ర పోషించిన ఏపీ సీఎం చంద్రబాబుకి ధన్యవాదాలు తెలిపారు. ఆమ్ ఆద్మీ పార్టీ అధినేత కేజ్రీవాల్‌తో సహా ఆ పార్టీ ముఖ్య నాయకుల్ని ఓడించి ప్రజాధనాన్ని దోచుకునే వారిని క్షమించబోమని ప్రజలు స్పష్టమైన తీర్పునిచ్చారని మంత్రి చెప్పుకొచ్చారు. అభివృద్ధి, సంక్షేమానికి అందలం ఎక్కించి, అవినీతి, అబద్ధాలకు ఢిల్లీ ప్రజలు గుణపాఠం నేర్పారని అన్నారు. కాంగ్రెస్ సమాధిపై ఢిల్లీ ప్రజలు మరో రాయిని పేర్చారని మంత్రి సత్యకుమార్ ఎద్దేవా చేశారు. బీజేపీకి పట్టం కట్టి దేశ రాజధానిని ఒక వికసిత్ ఢిల్లీగా తీర్చిదిద్దడానికి బాటలు వేసుకున్నారని సంతోషం వ్యక్తం చేశారు. ఢిల్లీ ప్రజలకు, కార్యకర్తలకు, ముఖ్యంగా ఈసారి బీజేపీని ఆదరించిన దక్షిణాది రాష్ట్రాల ప్రజలకూ ధన్యవాదాలు తెలియజేస్తున్నట్లు చెప్పారు. గెలుపొందిన వారికి హృదయ పూర్వక శుభాకాంక్షలు తెలిపారు. ఢిల్లీ ప్రజలు పెట్టుకున్న నమ్మకాన్ని, విశ్వాసాన్ని ఆప్ అధినేత కేజ్రీవాల్ నిలబెట్టుకోలేదని కేంద్ర మంత్రి



పెమ్మసాని చంద్రశేఖర్ అన్నారు. సంక్షేమం, తాయిలాలతో ప్రజలను మభ్యపెట్టాలని కేజ్రీవాల్ చూశారని కేంద్రమంత్రి మండిపడ్డారు. ప్రజల్లో స్పష్టమైన మార్పు తాము ప్రచారం చేసినప్పుడే కనిపించిందని ఆయన చెప్పుకొచ్చారు. ఢిల్లీలో వెహికల్ పొల్యూషన్‌తోపాటు పొలిటికల్ పొల్యూషన్ ఉందని, బీజేపీ గెలుపుతో ఆ రెండూ పోతాయని అన్నారు. ఏపీ సీఎం చంద్రబాబు, తాను ఢిల్లీ ఎన్నికల్లో ప్రచారం చేసిన ప్రతి చోటా బీజేపీ అభ్యర్థులు భారీ మెజారిటీతో గెలిచారని పెమ్మసాని చెప్పుకొచ్చారు. ఆ రాష్ట్ర ప్రజలు మార్పు కోరుకున్నారని, అందుకే డబుల్ ఇంజన్ సర్కార్‌ని గెలిపించాలని సంతోషం వ్యక్తం చేశారు. కేజ్రీవాల్ ప్రజలకు మంచి నీరు, సరైన రోడ్లు కూడా ఇవ్వలేకపోయారని మండిపడ్డారు. ఆయన మంచి చేస్తారని రెండు సార్లు గెలిపిస్తే అవినీతి ఆరోపణలు ఎదురుకొన్నారని ధ్వజమెత్తారు. నీతి నిజాయతీతో రాజకీయం చేస్తానని గెలిచిన కేజ్రీవాల్ ఆ విధంగా చేయలేకపోయారు కాబట్టే ప్రజలు అతన్ని ఓడించారని చెప్పుకొచ్చారు. ఇక, కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ మాటలను ప్రజలు విశ్వసించడం లేదని కేంద్ర మంత్రి పెమ్మసాని చెప్పుకొచ్చారు.

## ఫలించని జైలు సెంటిమెంట్..

# ఢిల్లీ ఎన్నికల్లో కేజ్రీవాల్‌కు ఎదురుదెబ్బ..

మొదటి పేజి తరువాయి

ఘోర పరాభవాన్ని రుచి చూశారు. రెండు సార్లు వరసగా గెలిచిన ఆప్ ఈసారి ప్రధాని మోదీ దెబ్బకు చతికలపడిపోయింది. మరోవైపు 27 ఏళ్ల తర్వాత దేశ రాజధానిలో బీజేపీ అధికారం చేపట్టనుంది. దీంతో ఎన్డీయే కూటమి శ్రేణులు దేశవ్యాప్తంగా సంబరాలు చేసుకుంటున్నారు.

**వైఎస్ జగన్..**

అయితే ఆప్ అధినేత అరవింద్ కేజ్రీవాల్‌కు "జైలు సీఎం" సెంటిమెంట్ ఏమాత్రం కలిసిరాలేదని చెప్పొచ్చు. జైలుకు వెళ్లొచ్చిన రాజకీయ నేతలు ముఖ్యమంత్రులు అవుతున్న ట్రెండ్ దేశంలో కొన్నేళ్లుగా కొనసాగుతోంది. 2019 సంవత్సరానికి ముందు అవినీతి కేసుల్లో వైసీపీ అధినేత జగన్ మోహన్ రెడ్డి జైలుకు వెళ్లారు. దాదాపు 10 నెలలపాటు జైలులో ఉన్న జగన్.. అనంతరం 2019 ఎన్నికల్లో పోటీ చేసి ఏకంగా 151 సీట్లు కైవసం చేసుకున్నారు.

నారా చంద్రబాబు నాయుడు..

2024 ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీ ఎన్నికలకు ముందు టీడీపీ అధినేత చంద్రబాబు సైతం దాదాపు రెండు నెలలపాటు రాజమహేంద్రవరం కేంద్ర కారాగారంలో జైలులో ఉన్నారు. చంద్రబాబుపై అక్రమ కేసులు బనాయించిన అప్పటి వైసీపీ సర్కార్ ఆయన్ను జైలుకు పంపించింది. అనంతరం బయటకు వచ్చిన చంద్రబాబు 2024 ఎన్నికల్లో బీజేపీ, జనసేనతో పొత్తుపెట్టుకుని ఏకంగా 164 సీట్లు కైవలం చేసుకుని




వైసీపీని చిత్తు చేశారు.

రేవంత్ రెడ్డి..

తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి కూడా గతంలో జైలుకు వెళ్లిన సంగతి తెలిసిందే. 2015 సంవత్సరంలో ఎమ్మెల్సీ ఎన్నికల్లో టీడీపీ అభ్యర్థికి ఓటు వేయాలని నామినేటెడ్ ఎమ్మెల్సీ స్టీఫెన్ సన్‌కు రేవంత్ రెడ్డి డబ్బులు ఎర చూశారని ఏసీబీ కేసు నమోదు చేసింది. ఈ కేసులో ఆయన్ని అరెస్టు చేసి జైలుకు తరలించారు. జైలు నుంచి బయటకు వచ్చి కాంగ్రెస్ పార్టీలో రేవంత్ రెడ్డి చేరారు. 2023లో జరిగిన తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల్లో కొడంగల్ నియోజకవర్గం నుంచి రేవంత్ రెడ్డి ఎమ్మెల్యేగా గెలిచి ముఖ్యమంత్రి పీఠాన్ని కైవసం చేసుకున్నారు.

హేమంత్ సోరెన్..

అలాగే జార?ండ్ ముక్తీ మోర్చా-జేఎంఎం హేమంత్ సోరెన్ సైతం 2024లో భూ కుంభకోణంలో అరెస్టయ్యారు. ఆయన కూడా దాదాపు ఐదు నెలలపాటు జైలు జీవితం అనుభవించారు. ఆ తర్వాత గతేడాది జూన్‌లో జైలు నుంచి విడుదల అయ్యారు. అనంతరం జరిగిన జార?ండ్ అసెంబ్లీ ఎన్నికల్లో బర్హైత్ నియోజకవర్గం నుంచి పోటీ చేశారు. 39,791 ఓట్ల తేడాతో ప్రత్యర్థిని చిత్తు చేసిన జార?ండ్ ముఖ్యమంత్రి పీఠాన్ని సోరెన్ అధిరోహించారు.

కేజ్రీవాల్..

కానీ, జైలు సీఎం ట్రెండ్‌కు ఆప్ అధినేత కేజ్రీవాల్ బ్రేక్ వేశారు. ఢిల్లీ మద్యం కుంభకోణంలో 21 మార్చి 2024న ముఖ్యమంత్రి కేజ్రీవాల్‌ను ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ అరెస్టు చేసింది. దాదాపు 6 నెలలపాటు ఆయన తీహార్‌లో జైలులో ఉన్నారు. గతేడాది సెప్టెంబర్‌లో విడుదల అయ్యారు. ఆ తర్వాత ఆప్ నేత అతిషిని ఆయన ఢిల్లీకి సీఎంని చేశారు. తాజాగా జరిగిన ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల్లో కేజ్రీవాల్ ఘోర ఓటమిని చవిచూశారు. దీంతో జైలు సీఎం ట్రెండ్‌కు బ్రేక్ వేసిన నేతగా కేజ్రీవాల్ నిలిచారు.

తెలంగాణ సేన

సోమవారం 10 - 02 - 2025

# తెలంగాణ రాష్ట్ర అభివృద్ధి కాంగ్రెస్ తోనే సాధ్యం



**కొత్తగూడ గంగారం తెలంగాణ సేన :** కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి 13 నెలలు పూర్తి చేసుకున్న సందర్భంగా... ఎన్నికల మేనిఫెస్టో ప్రకారం సంక్షేమ పథకాలతో పాటు ఆర్థిక ప్రణాళిక ఎలాంటి అవరోధం ఏర్పడకుండా సురక్షిత పాలనలో తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి 13 నెలల్లోనే ఎన్నో సంక్షేమ పథకాలు తో పాటు అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టింది.

1. రైతు రుణమాఫీ
2. ఉచిత విద్యుత్ 200 యూనిట్లు
3. మహిళకు ఉచిత బస్సు ప్రయాణం.
4. గ్యాస్ సబ్సిడీ
5. రైతు భరోసా
6. %దీజ% కమీషన్ ఏర్పాటు
7. కులగణన
8. రైతు కమీషన్ ఏర్పాటు
9. విద్యా కమీషన్ ఏర్పాటు
10. వైశ్య కార్పొరేషన్
11. రైతు కూలీలకు రైతు భరోసా
12. సన్న వడ్లకు 500 బోనస్
13. సంవత్సరంలో 55 వేల ఉద్యోగాలు
14. తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు తర్వాత డీఎస్సీ వేయడమే కాకుండా ఉద్యోగాలు కూడా ఇచ్చాము.
15. గ్రూప్ 1 పరీక్ష సక్సెస్ ఫుల్ చేశాము.
16. %ాజ% వర్గీకరణ పూర్తి చేశాము.
17. 25 లక్షల మంది రైతులకు రుణమాఫీ కింద బ్యాంకులలో 21 వేల కోట్ల రూపాయలు బ్యాంకులలో వేశాము.
18. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చినాక కేవలం రైతుల కోసమే 55 వేల కోట్ల రూపాయలు ఖర్చు చేశాము.
19. తెలంగాణ తల్లి విగ్రహ ఆవిష్కరణ.
20. జయ జయహే తెలంగాణ అధికారిక గేయం.
21. తెలంగాణ కవులు కళాకారులకు గుర్తింపు కోటి రూపాయల నగదు పురస్కారం.
22. గద్దర్ పేరిట నంది అవార్డులు ప్రకటన
23. సంక్షేమ హాస్టల్స్ కి డైట్ చార్జీలు, కాస్మోటిక్స్ చార్జీలు పెంచినం.
24. సంక్షేమ హాస్టల్ లలో పిల్లల కోసం మటన్ నెలకు రెండు సార్లు చికెన్ నాలుగు సార్లు పెట్టాలని నిర్ణయం తీసుకున్నాము.
25. దావోస్ పర్యటనలో గత సంవత్సరం ఇప్పుడు కలిసి సుమారు 2 లక్షల 20 వేల కోట్ల రూపాయల పెట్టుబడులు తీసుకొచ్చాం.
26. ప్రతి నియోజకవర్గంలో అభివృద్ధి కోసం సుమారు 15 నుండి 20 కోట్ల రూపాయల నిధులు విడుదల చేశాం.
27. ప్రభుత్వ ఉద్యోగులకు ప్రతి నెల 1వ తారీఖు 5 వ తారీకు లోపల జీతాలు వేస్తున్నాము.
28. ఆరోగ్య శ్రీ సేవల కోసం వెయ్యి కోట్లు బిల్లులు చెల్లించాం.
29. తెలంగాణ రాష్ట్రంలో 55 లక్షల కుటుంబాలకు ఉచిత విద్యుత్ 200 యూనిట్లు జీరో బిల్లు ఇస్తున్నాం.
30. గ్రామ పంచాయతీ కార్మికులకు వేతనాలు ఇస్తున్నాం.
31. %=శీఖీ=% పట్టా భూములకు కూడా రైతు భరోసా ఇవ్వాలని నిర్ణయం తీసుకున్నాము.
32. అర్హులైన వారికి ఇందిరమ్మ ఇళ్ళు ఇవ్వాలని వారికి ప్రభుత్వం నుండి 5 లక్షల రూపాయల సహాయం ఇవ్వాలని నిర్ణయం తీసుకున్నాము.
33. అర్హులైన అందరికి రేషన్ కార్డులు ఇవ్వాలని నిర్ణయం తీసుకున్నాము.
34. ఉద్యోగ నియామకాల కోసం జాబ్ క్యాలెండర్ విడుదల చేశాము.
35. లితెలంగాణ రాష్ట్రంలో సన్న వడ్లు పదేళ్ళ కంటే ఎక్కువగా పండించాము

ప్రతి బడుగు బలహీన వర్గాలకు నిరుపేదలందరికీ నిస్వార్ధన సంక్షేమ పథకాలు చేరుతాయని కొత్తగూడ బ్లాక్ కాంగ్రెస్ అద్యక్షులు సుంకర బోయిన మొగిలి తెలిపారు.

## టోల్ గేటు యాజమాన్యంపై చర్యలు తీసుకోవాలి

సిపిఐ రాస్తా రోకో లో ధనుంజయ నాయుడు వ్యాఖ్య




**తెలంగాణ సేన :** అడ్డగోలుగా దోపిడీకి పాల్పడుతున్న చిల్లెపల్లి టోల్గేటు యాజమాన్యంపై చర్యలు తీసుకోవాలని సిపిఐ సూర్యాపేట జిల్లా కార్యవర్గ సభ్యులు ధూళిపాళ ధనుంజయ నాయుడు డిమాండ్ చేశారు. వాహనదారుల పట్ల టోల్గేటు యాజమాన్య దోపిడీ విధానాన్ని నిరసిస్తూ సిపిఐ పార్టీ ఆధ్వర్యంలో చిల్లేపల్లి ముసిపైన జరిగిన రాస్తారోకోను ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ గత టోల్ గేటు నిర్వహకులు 20 కిలోమీటర్ల పరిధిలోని గ్రామాలను లోకల్ గా పరిగణనలోకి తీసుకొని వాహనదారులకు ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పించారని కానీ ఇప్పుడు టోల్గేట్ వారు లోకల్ వారికి కూడా 110 రూపాయలు టోల్ ఫీజు వసూలు చేస్తున్నారని, అందుకని జిల్లా కలెక్టర్ తో పాటు స్థానిక పోలీసులు జోక్యం చేసుకొని అన్ని పార్టీల నాయకులను పాత్రికేయులను పిలిపించి వారి సమక్షంలో చర్చలు జరిపి లోకల వారికి ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పించి వాహనదారులకు ఊరట కల్పించాలని ఆయన డిమాండ్ చేశారు.స్థానిక ప్రజలకు అనుకూలంగా టోల్గేట్ యాజమాన్యఓ వారు స్పందించకుంటే సిపిఐ తో పాటు మిగతా ప్రజా సంఘాలను సామాజిక సంఘాలను స్వచ్ఛంద సేవా సంస్థలు కలుపుకొని నిరాహార దీక్షలు చేపడతామని 48 గంటల్లోగా యాజమాన్యం వారు తమ వైఖరి తెలియజెప్పాలని ఆయన విజ్ఞప్తి చేశారు.ఉద్యమాలు చేయడం సిపిఐ కి కొత్తఏమీకాదని, ప్రజాభిష్టానికి యాజమాన్యం సానుకూలంగా స్పందించాలని హితవుపలికారు. ఈ కార్యక్రమంలో పట్టణ సిపిఐ కార్యదర్శి కత్తి శ్రీనివాసరెడ్డి, ఏఐవైఎఫ్ సూర్యాపేట జిల్లా అధ్యక్షుడు చిలకరాజు శ్రీను, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు రావుల సత్యం, మహిళా సమాఖ్య జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ లక్ష్మి, ఏఐటీయూసీ మండల అధ్యక్షుడు ఊదర వెంకన్న, ఎస్.కె మదర్ ఏఐఎస్ఎఫ్ నాయకుడు కొమర్రాజు వెంకట్ ఏఐవైఎఫ్ నాయకుడు పరికె భరత్, తిప్పన రాంరెడ్డి వంగాల రంజిత్ రెడ్డి, వంగాల భాస్కర్ రెడ్డి, వంగాల లక్ష్మి, నరసింహారెడ్డి బొమ్మ కంటి సైదులు, నక్క వెంకట్, గూడ వినయ్ పావని పాల్గొన్నారు.

## శ్రీ శ్రీ కట్టమైసమ్మ జాతరలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్



**కుత్బుల్లాపూర్, తెలంగాణ సెన న్యూస్ :** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం పరిధిలోని సూరారంలో మాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కూన శ్రీశైలం గౌడ్ శ్రీ శ్రీ కట్టమైసమ్మ దేవి జాతరలో పాల్గొన్నారు.అనంతరం వేదపండితుల ఆశీర్వచనల మధ్య అమ్మవారి ఆశీస్సులు తీసుకున్నారు.ఈ సందర్భంగా కూన శ్రీశైలం గౌడ్ మాట్లాడుతూ శ్రీ శ్రీ కట్టమైసమ్మ తల్లి ఆశీస్సులు ఎల్లవేళలా ప్రజలందరిపై ఉండాలని కోరారు.. అమ్మవారి జాతరలో భక్తులు అధిక సంఖ్యలలో రావడం చూస్తుంటే చాలా సంతోషంగా ఉందన్నారు.రానున్న రోజుల్లో గుడి అభివృద్ధికి కృషి చేస్తానన్నారు.ఈ కార్యక్రమంలో మన్నె ప్రసాద్, నేమురీరి రమేష్ గౌడ్, మహేష్,మల్లేష్ యాదవ్, గోపాల్,చౌద శ్రీనివాస్,కూన రఘు గౌడ్, ప్రభాకర్ రెడ్డి, నాగిళ్ళ శ్రీనివాస్, చంద్రయ్య, ఉల్పి శామ్,మోటె శ్రీనివాస్,రమేష్ మంజుల్కర్, పులి సందీప్ గౌడ్, ఆరవ వెంకట్ మొహమ్మద్ షాకీర్, గుమస్తా మధు, సుజీత్ రెడ్డి గార్లతో పాటు తదితరులు పాల్గొన్నారు.

## గజ్వేల్ ప్రభుత్వ పాఠశాలకు సొంత నిధులతో బోరు వేయించిన టీచర్ ప్రవీణ్ కుమార్



**తెలంగాణ సెన న్యూస్ :** సిద్దిపేట జిల్లా గజ్వేల్ పట్టణం బాలుర విద్యా సౌధంలోని ప్రభుత్వ పాఠశాలలో త్రాగునీటి సమస్య తలెత్తింది. మిషన్ భగీరథ ద్వారా వస్తున్న అరకొరగా వస్తున్న పాఠశాలలో సంపు లో నిలువ చేసిన నీటిని పాఠశాల అవసరాలకు వినియోగిస్తున్నారు. సంపులో నిల్వ ఉన్న నీరు పైకప్పు లేకపోవడంతో నీరు కలుషితమైంది. మంచినీటి సమస్యను గుర్తించిన పాఠశాలలో డ్రాయింగ్ మాస్టర్ గా విధులు నిర్వహిస్తున్న పాలమాకుల ప్రవీణ్ కుమార్ తన స్వంత ఖర్చులతో బోరు వేసి మోటార్ బిగించి పూజా కార్యక్రమాలు నిర్వహించి మంచినీటి సౌకర్యాన్ని వాడుకలోకి తీసుకొచ్చారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా విద్యాధికారి శ్రీనివాస్ రెడ్డి హాజరై మంచినీటి సుజల ప్రవంతి తన చేతుల మీదుగా ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా విద్యాధికారి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ ఎంతోమంది చెప్పే వాళ్ళు ఉంటారు కానీ పాలమాకుల ప్రవీణ్ కుమార్ చేతలతో తన యొక్క సేవా గుణాన్ని చాటుకున్నారని అభినందించారు. అదేవిధంగా మండల విద్యాధికారి కృష్ణ మాట్లాడుతూ నిస్వార్థ సేవకు ప్రవీణ్ కుమార్ ప్రతీక అని కొనియాడారు ఈ కార్యక్రమంలో అధ్యాపక బృందం,విద్యార్థులు, బోధనేతర సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## దళిత బహుజనుల రాజ్యాధికారం కోసం పోరాటం

డిబిఆర్పి కార్యాలయంలో విశిష్ట సేవ రత్న నేషనల్ అవార్డు గ్రహీత ఇమ్మడి బాబు




**నర్సంపేట డివిజన్ తెలంగాణ సేన :** మన భారత దేశంలో బిసి కులాల కుల గణన జరగవలసింది బీసీలు సెంట్రల్ గవర్నమెంట్ సర్వే రిపోర్ట్ ప్రకారం 52 శాతం మరి తెలంగాణలో మొన్న సర్వే జరిగింది ముఖ్యమంత్రి 44% అని సభలో మాట్లాడినారు వాస్తవానికి బీసీ కులాలు అన్ని కలిసి 52% వాళ్లకు రిజర్వేషన్ జనాభా నిష్పత్తిని ప్రకారం రాజకీయ రంగంలో అంతే ఇవ్వాలి అయితే ఇక్కడ బీసీలకు అన్యాయం జరుగుతుంది మరి బీసీలను ఓట్లుగానే వాడుకుంటా ఉన్నారు స్వాతంత్రం వచ్చి 77 సంవత్సరాలు గడిచిన బీసీ కులాల ప్రాతినిత్య ప్రకారము రాజకీయ రంగంలో స్థానం లేదు కాబట్టి ఇప్పటికైనా రీ సర్వే చేసి బీసీల రిజర్వేషన్ శాతానికి రాజకీయ రంగంలో వాళ్లకు ప్రాతినిధ్యం ఇవ్వాలి మరి కాంగ్రెస్ ప్రభుత్వంలో ఇందిరమ్మను కచ్చితంగా వాడుకుంటారు ఇందిరమ్మ అంటేనే పేదలకు ఇండ్లు నిర్మించి ఇస్తారని ఇందిరమ్మ ఇండ్లు పథకం పెట్టినారు ఇందులో కొన్ని కిందిస్థాయి కమ్యూనిటీలకు వాళ్లు ఏ రూపంలో ఉన్న కానీ వాళ్లకు కచ్చితంగా అర్హులని ఇల్లు ఇస్తారు మళ్లీ ముఖ్యమంత్రి సర్వే అని పెట్టినారు ఇందిరమ్మ ఇండ్లలో ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీలకు అర్హులందరికీ ఇళ్లు నిర్మించి వాళ్ళని కోరుచూ ఈ కార్యక్రమం అయిన తర్వాతనే సర్పంచ్ ఎన్నికలకు పోతే పలుకు రావలసిన ఫలితాలు వస్తాయని వీటిని దృష్టిలో ఉంచుకొని ముందు ఇందిరమ్మ ఇండ్లు నిర్మాణ కార్యక్రమం చేయాలని మా డి.బి.ఆర్.పి సంఘం నుండి డిమాండ్ చేస్తున్నాం ఈ కార్యక్రమంలో డిపిఆర్పి నర్సంపేట నియోజకవర్గ ఇన్చార్జి రాపర్తి జగన్నాథం మహిళా నాయకులు అల్లం రాజక్క గండికోట సమ్మక్క ఇరుకుల్ల శీను కుసుమ రవి సామంతుల మౌనిక తదితరులు పాల్గొన్నారు.

## డబ్ల్యూ ఆర్ సి నూతన కమిటీ




**హన్మకొండ, తెలంగాణ సేన న్యూస్ :** నేడు వరల్డ్ కన్స్యూమర్ రైట్స్ వ్యవస్థాపకులు, జాతీయ చైర్మన్ అయిన డాక్టర్ నలమాస శ్రీకాంత్ గౌడ్ ఆధ్వర్యం లో హనంకొండ లోని రాధా కన్వెన్షన్ హాల్ లో ఉమ్మడి వరంగల్ జిల్లా నూతన కమిటీల ఏర్పాటు చేసి డబ్ల్యూ సి ఆర్ గ్రీట్ అండ్ ప్రెస్ మీట్ నిర్వహించారు.జయశంకర్ భూపాలపల్లి జిల్లా డబ్ల్యూ సి ఆర్ వరల్డ్ కన్స్యూమర్ రైట్స్ జయశంకర్ భూపాలపల్లి జిల్లా వైస్ చైర్మన్ గా గుండాల సునిల్ చంద్రకు డాక్టర్ శ్రీకాంత గౌడ్ బాధ్యతలు అప్పగించారు.ఈ సందర్భంగా సునిల్ చంద్ర మాట్లాడుతూ జాతీయ కమిటీ ఆదేశాల మేరకు జిల్లా ప్రజల కోసం వినియోగదారుల సేవా సంబంధిత సేవలు అందిస్తామని హామీ ఇస్తూ.. నమ్మకం తో బాధ్యతలు అప్పగించిన డాక్టర్ శ్రీకాంత్ గౌడ్ కి హృదయ పూర్వక కృతజ్ఞతలు తెలియజేసారు.

## కంటికి రెప్పలా.... నియోజకవర్గ ప్రజలను చూసుకుంటున్న- కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి

తన తల్లి సుశీలమ్మ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నియోజకవర్గ ప్రజల చూపు చల్లగా ఉండాలని ఉచిత కంటి వైద్య శిబిరాలు నిర్వహిస్తూ కంటి సమస్యలు వున్న వారికి ఉచితంగా కంటి ఆపరేషన్ లు... ఆపరేషన్ అయిన వారికి రెండోసారి కంటి పరీక్షలు





**మునుగోడు, ఫిబ్రవరి-9, తెలంగాణ సేన న్యూస్ :** జనవరి 19న మునుగోడు లో ని తన వ్యక్తిగత క్యాంపు కార్యాలయం లో నిర్వహించిన ఉచిత కంటి వైద్య శిబిరం లో 1058 మందికి కంటి వైద్య పరీక్షలు నిర్వహించి కంటి చూపు మందగించిన 216 మందికి ఉచితంగా కంటి ఆపరేషన్లు చేయించారు.ఆపరేషన్ చేయించిన వాళ్లకి మళ్లీ ఆదివారం మరల వైద్య శిబిరం నిర్వహించి ఆపరేషన్ చేసిన కన్ను ఎలా ఉంది అని పరీక్షలు చేయించారు. కేవలం ఆపరేషన్లు చేయించిన వారికి మాత్రమే నిర్వహిస్తున్నామని తెలిసినప్పటికీ గతంలో జరిపిన వైద్య శిబిరానికి రాని వాళ్ళు కూడా( కొత్త వాళ్ళు)రావడంతో 310 మంది కంటి వైద్య పరీక్షలు నిర్వహించారు... వీరిలో 124 మందికి ఆపరేషన్లు అవసరమని వైద్యులు గుర్తించారు... 58 మందిని వెంటనే ఆపరేషన్ కోసం హైదరాబాద్ పంపించారు.. మిగతా వారిని మంగళవారం రోజు పంపించి ఆపరేషన్ పూర్తి చేయిస్తారు... వచ్చిన ప్రతి ఒక్కరికి ఎటువంటి ఇబ్బంది కలగకుండా అందరిని పరిశీలించి వారి కంటిచూపు మెరుగయ్యేంతవరకు వైద్యం అందిస్తామని హామీ ఇచ్చారు. తమ కడుపున పుట్టిన సొంత బిడ్డలే సరిగా పట్టించుకోని ఈ రోజుల్లో సొంత కొడుకు లాగా మా అందరికీ కంటి ఆపరేషన్లు చేయించడమే కాకుండా మళ్లీ మళ్లీ డాక్టర్లతో పరీక్షలు చేయిస్తున్న మనసున్న మంచి మారాజు మా రాజగోపాల్ రెడ్డి గారని ఆనందం వ్యక్తం చేస్తున్నారు నియోజకవర్గ ప్రజలు.

## 270వ అన్నదాన కార్యక్రమము



### అనాథలు, నిరాశ్రయుల కోసం

**హైదరాబాద్, తెలంగాణ సేన న్యూస్ :** వాహనంలో సంచరిస్తూ నగరంలో రోడ్ల పక్కన జీవనం సాగిస్తున్న ఆకలితో ఉన్న అనాథలు, నిరాశ్రయులకు 270వ అన్నదాన కార్యక్రమము నిర్వహించాము. ఈ అన్నదాన కార్యక్రమములో ప్రెసిడెంట్ వై. సంజీవ కుమార్, వైస్ ప్రెసిడెంట్ పావని.ఓ, సేవ సభ్యులు ఆంజనేయులు,రాజేశ్వర్ రెడ్డి, క్రాంతి కుమార్, వంశీ, భానుప్రకాష్ మొదలగు వాళ్ళు పాల్గొన్నారు.

## బాలిశెట్టి సుందర్ రాజ్ ఆధ్వర్యంలో పూర్వ విద్యార్థుల ఆత్మీయ కలయిక

పదవ తరగతి 1979౹1980 కూలీ లైన్ ప్రభుత్వ ఉన్నత పాఠశాల

మరణించిన పూర్వ ఉపాధ్యాయులకు విద్యార్థులకు శ్రద్ధాంజలి

మాజీ మున్సిపల్ కౌన్సిలర్ బాలిశెట్టి సత్యభామ పాల్గొన్నారు






**తెలంగాణ సేన :** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కొత్తగూడెం కూలీ లైన్లో ఉన్న ప్రభుత్వ ఉన్నత పాఠశాల పదవ తరగతి పూర్వ విద్యార్థులు 1979- 1980 బ్యాచ్ ఆత్మీయ సమ్మేళన కార్యక్రమం విద్యానగర్ కాలనీ ఫంక్షన్ హాల్ లో నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా రిటైర్డ్ హెడ్మాస్టర్ బ్రహ్మానందరావు రవి బాలన్ కేతన్ హెచ్ఎం వెంకటేశ్వరరావు పాల్గొన్నారు. ఈ కార్యక్రమాన్ని నిర్వహించడం కొరకు ముందుకు వచ్చిన బాలిశెట్టి సుందర్ రాజ్ ఈశ్వరయ్య గోపి గోపీనాథ్ శ్యాంసుందర్ ఎంతో కష్టపడి వివిధ జిల్లాలలో ఉన్న చిరకాల చిన్ననాటి మిత్రులను అందరిని ఒకటి చేయాలని తపనతో గత కొన్ని రోజులుగా ఎంతో కష్టపడ్డారు దాని ఫలితంగానే నేడు 9వ తారీకు ఫిబ్రవరి ఆదివారం ఇక్కడ ఆత్మీయ కలయిక నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమానికి పూర్వ విద్యార్థులు దాదాపు 80 మంది వివిధ ప్రాంతాల నుండి రావడం జరిగింది. ఈ సందర్భంగా పూర్వ విద్యార్థులందరూ ఒకటిగా చేసి ఒక దగ్గర కలుసుకునే వరకు కష్టపడ్డ అందరికీ కృతజ్ఞతలు తెలియజేయడం జరిగింది. ఈ సందర్భంగా ముఖ్య అతిథులు మాట్లాడుతూ వారి అనుభవాలను సూచనలు తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మరణించిన ఉపాధ్యాయులను విద్యార్థులను జ్ఞాపకం చేసుకుంటూ వారికి రెండు నిమిషాలు మౌనం పాటించి శ్రద్ధాంజలి ఘటించడం జరిగింది. ఆ పాఠశాలలో చదివిన విద్యార్థులు ఉన్నతమైన ఉద్యోగాలు చేస్తూ వివిధ పదవులు ప్రజాసేవలో ఉన్న వారు వారి వారి అనుభవాలను వారి చిన్ననాటి జ్ఞాపకాలను అనుభూతులను అందరితో పంచుకోవడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పాల్గొన్న వారు మాట్లాడుతూ ఆనాటి విద్యార్థులు ఇప్పటికీ దృఢంగా ఉన్నారని నేటి విద్యార్థులు మాదకద్రవ్యాలకు అలవాటు పడి వారి ఆరోగ్యాలను పాడు చేసుకుంటున్నారని మీరు వారందరినీ మంచి మార్గంలో మంచి ఆరోగ్యం గా ఉండేలా చూడాలని వారన్నారు. మీ శేష జీవితాలను ఆధ్యాత్మికత లో ను సమాజ సేవలోనూ పర్యావరణ పరిరక్షణలోనూ పిల్లలను మంచి మార్గంలో పెంచుతూ మంచి ఉన్నత విలువలతో జీవించాలని అనాధలకు సేవ చేయాలని అనాధలను ఆదుకోవాలని వారు కోరారు . ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు వివిధ జిల్లాల నుండి వచ్చిన పదవ తరగతి విద్యార్థి విద్యార్థినిలు వారి కుటుంబ సభ్యులతో పాల్గొనడం జరిగింది.

## బెజవాడ దుర్గమ్మను దర్శించుకున్న నాగ చైతన్య



**తెలంగాణ సేన :** సినీ హీరో అక్కినేని నాగచైతన్య విజయవాడ కనకదుర్గమ్మ అమ్మవారిని దర్శించుకున్నారు. ఆదివారం ఉదయం విజయవాడకు చేరుకున్న "తండేల్" చిత్ర బృందం సభ్యుల తో కలిసి ఇంద్రకీలాద్రిపై కొలువైన అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. తండెల్ మూవీ ప్రమోషన్ లో భాగంగా విజయవాడ వచ్చిన హీరో నాగచైతన్య, నిర్మాత బన్నీ వాసు, డైరెక్టర్ చందు మొండేటి లకు ఆలయ అధికారులు, పశ్చిమ ఎమ్మెల్యే కార్యాలయ కార్యదర్శి ప్రత్తిపాటి శ్రీధర్, జనసేన రాష్ట్ర కార్యదర్శి అమ్మిశెట్టి వాసు ఎన్డీయే కూటమి నేతలు ఘనంగా స్వాగతం పలికారు. అమ్మవారి దర్శనం అనంతరం ఆలయ అర్చకులు వారికి వేదాశీర్వచనాలు చేసి అమ్మవారి తీర్థప్రసాదాలను అందజేశారు.

తెలంగాణ సేన



## బంగారం మెరుపులు వచ్చే ఏడాది డిసెంబర్‌కల్లా రూ.90వేల పై మాటే



పెండ్లిండ్ల సీజన్ ప్రారంభం కావడంతో రిటైలర్లు, జ్యువెల్లర్ల నుంచి గిరాకీ పెరగడంతో కొన్ని రోజులుగా తగ్గుతూ వచ్చిన బంగారం, వెండి ధరలు తిరిగి ధగధగ మెరుస్తున్నాయి. మంగళవారం దేశ రాజధాని ఢిల్లీలో తులం బంగారం (24 క్యారట్స్) ధర రూ.600 వృద్ధితో రూ.78,050లకు చేరుకుంది. సోమవారం తులం బంగారం ధర రూ.77,450 వద్ద స్థిర పడింది. మరోవైపు కిలో వెండి ధర బుధవారం రూ.1,500 పుంజుకుని రూ.93,500 వద్ద ముగిసింది. సోమవారం కిలో వెండి ధర రూ.92 వేలు పలికింది. ఇక 99.5 శాతం స్వచ్ఛత గల బంగారం తులం రూ.600 పెరిగి రూ.77,650 వద్ద నిలిచింది. మల్టీ కమోడిటీ ఎక్స్ఛేంజ్ (ఎంసీఎక్స్)లో డిసెంబర్ డెలివరీ బంగారం తులం ధర రూ.615 వృద్ధితో రూ.75,662లకు చేరుకున్నది. అలాగే డిసెంబర్ డెలివరీ వెండి కాంట్రాక్ట్స్ ధర రూ.677 వృద్ధితో రూ.91,190 వద్ద ముగిసింది. అంతర్జాతీయ మార్కెట్లో కామెక్స్ గోల్డ్ ఫ్యూచర్స్‌లో ఔన్స్ బంగారం ధర 19.50 డాలర్లు పెరిగి 2,634.10 డాలర్ల వద్ద స్థిర పడింది. రష్యా-ఉక్రెయిన్ మధ్య ఉద్రిక్తతలు మరింత పెరగడంతో ఇన్వెస్టర్ల పెట్టుబడులకు స్వర్గధామంగా మారుతోంది. కామెక్స్ సిల్వర్ లో ఔన్స్ వెండి ధర 0.79 శాతం పెరిగి 31.47 డాలర్లకు చేరుకున్నది. పరిస్థితులు ఇలాగే కొనసాగడంతోపాటు యూఎస్ ఫెడ్ రిజర్వ్ కీలక వడ్డీరేట్లు తగ్గిస్తే 2025 డిసెంబర్ నెలాఖరు నాటికి ఔన్స్ బంగారం ధర 3000 డాలర్లకు దూసుకెళ్తుందని ప్రముఖ రేటింగ్ సంస్థ గోల్డ్ మాన్ సాచెస్ అంచనా వేసింది. వివిధ కేంద్రీయ బ్యాంకుల నుంచి డిమాండ్ రావడం కూడా బంగారం ధరల పెరుగుదలకు మరో కారణం అని పేర్కొంది.

## గోల్డ్ లోన్ చెల్లింపుల్లో ఇబ్బందులకు చెక్ త్వరలో కొత్త విధానం తేనున్న ఆర్‌బీఐ



అత్యవసర పరిస్థితుల్లో చాలామంది ఆర్థిక అవసరాల కోసం బంగారాన్ని తాకట్టుపెట్టి రుణాలు తీసుకుంటారు. ఈ రుణాలు సురక్షితంగా ఉంటాయి. ప్రస్తుతం బంగారం రుణాలను వడ్డీతో కలిపి అసలు కలిపి చెల్లించాల్సిందే. దాంతో చాలామంది వడ్డీతో కలిపి గడువులోగా తిరిగి చెల్లించడం ఇబ్బందికరంగా మారుతున్నది. దాంతో బంగారు ఆభరణాలు వేలానికి వెళ్లే పరిస్థితి నెలకొంది. త్వరలోనే ఈ సమస్యకు పరిష్కారం చూపబోతున్నది రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా. బంగారం ఆభరణాలపై తీసుకునే రుణాలను ఈఎంఐ రూపంలో చెల్లించే సదుపాయాన్ని తీసుకురావాలని యోచిస్తున్నట్లు తెలుస్తున్నది. బంగారు రుణాల మంజూరులో అవకతవకల నేపథ్యంలోనే ఈఎంఐ విధానం అయితే బాగుంటుందని ఆర్‌బీఐ భావించి ఈ నిర్ణయం తీసుకున్నట్లు సమాచారం. వాస్తవానికి, బంగారు ఆభరణాలపై రుణాలు ఇవ్వడంలో చాలా అక్రమాలు జరుగుతున్నాయని సెప్టెంబర్ 30న ఆర్బీఐ సర్క్యులర్‌లో పేర్కొంది. బంగారంపై రుణాలు అందించే సంస్థల పనితీరులో అవకతవకలు జరిగినట్లు ఆర్‌బీఐ గుర్తించింది. రుణాల సోర్సింగ్, మదింపు కోసం ఉపయోగించే థర్డ్ పార్టీల్లో అనేక లోపాలు ఉన్నాయనే ఆరోపణలున్నాయి. ఆభరణాల వేలంలోనూ పారదర్శకత లేదనే విమర్శలు ఉన్నాయి. ఇదిలా ఉండగా.. ఇటీవల గోల్డ్ రుణాల్లో భారీగానే వృద్ధి ఉందని రేటింగ్ ఏజెన్సీ ఐసీఆర్ఏ అభిప్రాయపడింది. వ్యవస్థీకృత రుణదాతల పోర్ట్‌ఫోలియో మార్చి 2025 నాటికి రూ.10 లక్షల కోట్లకు చేరుకుంటుందని అంచనా. సెప్టెంబర్ 30 నాటికి బ్యాంకుల ఆభరణాల రుణాలు 51 శాతం పెరిగి రూ.1.4 లక్షల కోట్లకు చేరినట్లు ఆర్‌బీఐ గణాంకాలు పేర్కొన్నాయి.

## గోల్డ్ లోన్లకూ ఈఎంఐలు

**పరిచయం చేసే యోచనలో బ్యాంకులు, ఎన్‌బీఎఫ్‌సీలు**

**రుణాల మంజూరులో లోపాల్ని గుర్తించిన ఆర్బీఐ**




గోల్డ్ లోన్లకూ త్వరలో ఈఎంఐలు వచ్చే అవకాశాలు కనిపిస్తున్నాయి. ప్రస్తుతం గృహ, వాహన, వ్యక్తిగత, విద్యా తదితర రుణాలకే నెలవారీ వాయిదా చెల్లింపుల (ఈఎంఐ) సౌకర్యం ఉన్నది. బంగారాన్ని తాకట్టు పెట్టి తీసుకునే అప్పులకు ఈ సదుపాయం లేదు. అయితే ఈ రుణాల మంజూరులో ఆర్బీఐ రకరకాల లోపాలను గుర్తించింది. దీంతో బ్యాంకులు, గోల్డ్ లోన్ కంపెనీల వంటి బ్యాంకింగేతర ఆర్థిక సంస్థ (ఎన్‌బీఎఫ్‌సీ)లు బంగారంపై రుణాలకూ ఈఎంఐలను తేవాలని చూస్తున్నట్టు తెలుస్తున్నది.

**ఇదీ సంగతి..**

బంగారు ఆభరణాలను తనఖా పెట్టి తీసుకునే రుణాల్లో లోపాలను గుర్తించామని ఈ సెప్టెంబర్ 30న ఓ సర్క్యులర్‌లో ఆర్బీఐ తెలిపింది. విలువ, పరిశీలన, రుణగ్రహీత ఆర్థిక సామర్థ్యం, వేలం వంటి అంశాల్లో బ్యాంకులు, రుణదాతలు నిర్లక్ష్యం చేస్తున్నారన్నది. తీసుకున్న అప్పును తిరిగి చెల్లిస్తారా? లేదా? అన్నది చూడాలని ఆర్బీఐ అంటున్నది. దీంతో ఈఎంఐ ఆధారిత వ్యవస్థను గోల్డ్ లోన్లకూ తేవాలనుకుంటున్నట్టు బ్యాంకర్లు చెప్తున్నారు. కాగా, సెప్టెంబర్ 30 నాటికి బ్యాంకులు రూ.1.4 లక్షల కోట్ల గోల్డ్ లోన్లను ఇచ్చాయి. గతంతో పోల్చితే 51 శాతం పెరిగాయి.

## వరుస పతనాలకు బ్రేక్

**సెన్సెక్స్ 239, నిఫ్టీ 65 పాయింట్ల లాభం**




దేశీయ స్టాక్ మార్కెట్లు తిరిగి లాభాల్లోకి రాగలిగాయి. బ్యాంకింగ్, ఐటీ, వాహన షేర్ల నుంచి లభించిన మద్దతుకు తోడు అంతర్జాతీ మార్కెట్లు మిశ్రమంగా ట్రేడైనప్పటికీ సూచీలు లాభాల్లో ముగిశాయి. వరుసగా నాలుగు రోజులుగా నష్టపోయిన సూచీలు ప్రారంభం నుంచే లాభాల బాట పట్టాయి. ఒక దశలో వెయ్యి పాయింట్లకు పైగా లాభపడిన 30 షేర్ల ఇండెక్స్ సూచీ సెన్సెక్స్ చివరకు 239.37 పాయింట్లు అందుకొని 77,578.38 వద్ద ముగిసింది. మరో సూచీ నిఫ్టీ ఏడు రోజుల పతనం నుంచి లాభాల్లోకి మళ్లింది. మార్కెట్ ముగిసే సమయానికి 64.70 పాయింట్లు అందుకొని 23,518.50 వద్ద స్థిరపడింది. గత ఏడు సెషన్లలో నిఫ్టీ 1,030 పాయింట్లు లేదా 4.3 శాతం పతనం కాగా, సెన్సెక్స్ 3,000 పాయింట్లు తగ్గి 77,300కి పడిపోయిన విషయం తెలిసిందే. ఎఫ్ఐఐలు అమ్మకాలకు మొగ్గుచూపడం, కార్పొరేట్ల నిరుత్సాహక ఫలితాలు, అమెరికా బాండ్ ఈల్డ్ బలపడటం సూచీల పతనానికి ప్రధాన కారణాలు. మహీంద్రా అండ్ మహీంద్రా, టెక్ మహీంద్రా, హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్, టైటాన్, టాటా మోటర్స్, అల్ట్రాటెక్ సిమెంట్, పవర్‌గ్రిడ్, ఇన్ఫోసిస్ షేర్లు లాభపడగా..రిలయన్స్, ఎస్బీఐ, బజాజ్ ఫిన్‌సర్వ్, మారుతి, టాటా స్టీల్, భారతీ ఎయిర్‌టెల్ షేర్లు నష్టపోయాయి.

# హైదరాబాద్ ఆఫీస్‌కు గిరాకీ నై

**తగ్గిన కొత్త ఆఫీస్ స్పేస్ సైప్లై, లీజింగ్ 25 శాతం చొప్పున పతనం**

**జూలై-సెప్టెంబర్‌కుగాను వెస్టియన్ నివేదిక**



తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత దాదాపు పదేండ్లపాటు అత్యధిక డిమాండ్‌ను చూసిన హైదరాబాద్ రియల్టీకి ఇప్పుడు ఆదరణే కరువైపోయింది.అటు హౌజింగ్ మార్కెట్, ఇటు ఆఫీస్ మార్కెట్ రెండూ కుప్పకూలుతున్నాయి మరి. ఎన్నో ప్రముఖ రియల్ ఎస్టేట్ కన్సల్టెన్సీలు విడుదల చేస్తున్న వరుస నివేదికలే ఇందుకు నిదర్శనం. దేశీయ రియల్టీపై అందులో హైదరాబాద్ ఆఫీస్ మార్కెట్ తీరుతెన్నులపై రియల్ ఎస్టేట్ కన్సల్టెంట్ వెస్టియన్ ఓ రిపోర్టునిచ్చింది. ఇందులో ఈ ఏడాది జూలై-సెప్టెంబర్ త్రైమాసికంలో ఆఫీస్ స్పేస్ సైప్లై, లీజింగ్ 25 శాతం పడిపోయినట్టు తేలింది. హైదరాబాద్ రియల్ ఎస్టేట్ పరుగులకు బ్రేక్ పడిందా?.. సుమారు దశాబ్దకాలం కనిపించిన డిమాండ్ ఇప్పుడు కనుమరుగైపోతున్నదా?.. అంటే అవుననే సమాధానాలే వినిపిస్తున్నాయి. కన్సల్టెన్సీ ఏదైనా.. చెప్పేది మాత్రం ఒక్కటే. అదే.. హైదరాబాద్ నిర్మాణ రంగంలో నిస్తేజం ఆవరిస్తున్నదని. ప్రముఖ రియల్ ఎస్టేట్ కన్సల్టెంట్ వెస్టియన్ విడుదల చేసిన తాజా నివేదిక సైతం ఇదే చెప్తున్నది. మంగళవారం వచ్చిన ఈ రిపోర్టు.. హైదరాబాద్‌లోని ఆఫీస్ స్పేస్‌కు గిరాకీ అంతంతమాత్రంగానే ఉన్నట్టు తేల్చింది. ఈ ఏడాది జూలై-సెప్టెంబర్ త్రైమాసికంలో మార్కెట్‌లోకి కొత్తగా అందుబాటులోకి వచ్చిన ఆఫీస్ స్పేస్ గతంతో చూస్తే 25 శాతం తగ్గినట్టు పేర్కొన్నది. 4.1 మిలియన్ చదరపు అడుగులకే పరిమితమైనట్టు స్పష్టం చేసింది. అలాగే ఇదే సమయంలో లీజింగ్ కార్యకలాపాలు సైతం 25 శాతం క్షీణించి 2.79 మిలియన్ చదరపు అడుగుల వద్దే ఉన్నట్టు వెల్లడైంది.

**రివర్స్ గేర్‌లో..**

దేశవ్యాప్తంగా కార్పొరేట్ కంపెనీలకు తమ కార్యాలయాల ఏర్పాటుకు ముందు గుర్తొచ్చేదే హైదరాబాద్. ఒకప్పుడు బెంగళూరు, ముంబైలకు ఈ ఘనత దక్కినా.. తెలంగాణ రాష్ట్రం ఏర్పాటుతో సుమారు పదేండ్లపాటు అప్పటి ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాలు, అందించిన సహకారంతో ఆ నగరాల స్థానంలోకి హైదరాబాద్ వచ్చి చేరింది. ఐటీ, ఐటీ అనుబంధ రంగాలు, ఫార్మా, బయోసైన్స్, ఏవియేషన్, డాటా సెంటర్లు ఇలా అన్నింటికీ హైదరాబాదే ప్రధాన కేంద్రంగా విరాజిల్లింది. కానీ ఇప్పుడు ఆ ఉత్సాహం సన్నగిల్లింది. హైదరాబాద్‌లో ఆఫీస్ స్పేస్‌ను లీజుకు తీసుకొనేందుకు ఎవరూ పెద్దగా ఆసక్తి చూపడం లేదు. దీంతో ఆఫీస్ స్పేస్ సైప్లై కూడా అందుకు తగ్గట్టుగానే తగ్గుతూ వస్తున్నది. దీనిపై రియల్టీ వర్గాల్లో ఆందోళనలు పెరుగుతున్నాయి.


**ఢిల్లీ, బెంగళూరుల్లో..**

ఓ వైపు హైదరాబాద్‌లో కొత్తగా వచ్చే ఆఫీస్ స్పేస్ క్షీణిస్తుంటే.. మరోవైపు బెంగళూరు, ఢిల్లీల్లో అది పెరుగుతూపోవడం గమనార్హం. ఈ జూలై-సెప్టెంబర్‌లో బెంగళూరులో అందుబాటులోకి వచ్చిన నూతన ఆఫీస్ స్పేస్ 3.6 మిలియన్ చదరపు అడుగులు. గతంతో పోల్చితే 33 శాతం ఎక్కువ. అలాగే ఢిల్లీ-ఎన్‌సీఆర్‌లోనూ 2.3 మిలియన్ చదరపు అడుగులకు ఎగిసింది. మునుపటితో చూస్తే ఇది ఏకంగా 360 శాతం పెరగడం విశేషం. ముంబైలో 0.90 మిలియన్ చదరపు అడుగులతో యథాతథంగా కొత్త ఆఫీస్ స్పేస్ సరఫరా ఉన్నది. చెన్నైలో స్వల్పంగా తగ్గగా, కోల్‌కతాలో ఏ-గ్రేడ్ ఆఫీస్ స్పేస్ సైప్లనే లేదని వెస్టియన్ చెప్పింది. పుణెలో మాత్రం 26 శాతం తరుగుదల కనిపించింది. దీంతో హైదరాబాద్‌సహా దేశంలోని ఈ ఏడు ప్రధాన నగరాల్లో ఓవరాల్‌గా మార్కెట్‌లోకి కొత్త ఆఫీస్ స్పేస్ రాక 4 శాతం పడిపోయి జూలై-సెప్టెంబర్‌లో 12.8 మిలియన్ చదరపు అడుగులుగా నమోదైనట్టు వెస్టియన్ ఈ సందర్భంగా స్పష్టం చేసింది.

**లీజింగ్‌లో..**

ఈ జూలై-సెప్టెంబర్‌లో బెంగళూరులో లీజింగ్ కార్యకలాపాలు 84 శాతం ఎగిసి 6.63 మిలియన్ చదరపు అడుగులకు చేరుకున్నాయి. పుణెలో 112 శాతం పెరిగి 2.33 మిలియన్ చదరపు అడుగులుగా నమోదైంది. చెన్నైలో లీజింగ్ కార్యకలాపాలు యథాతథంగానే ఉండగా, ముంబైలో స్వల్ప క్షీణత కనిపించింది. ఢిల్లీ-ఎన్‌సీఆర్‌లో 17 శాతం, కోల్‌కతాలో 45 శాతం తగ్గాయి. ఇక బ్యాంకింగ్, ఫైనాన్స్ సర్వీసెస్, ఇన్సూరెన్స్ రంగాల్లో డిమాండ్ ఉన్నట్టు వెస్టియన్ చెప్తున్నది.

# నేడు స్టాక్ మార్కెట్లకు సెలవు కానీ సాయంత్రం మాత్రం




దేశీయ స్టాక్ మార్కెట్లు బుధవారం ఉదయం క్లోజ్‌లో ఉంటాయి. నేడు మహారాష్ట్ర ఎన్నికల ఓటింగ్ నేపథ్యంలో బంద్ ఉంటాయని ప్రకటించారు. కానీ సాయంత్రం మాత్రం కొన్ని రకాల ట్రేడింగ్ జరుగుతుందని పేర్కొన్నారు. ఆ విశేషాలేంటో ఇక్కడ తెలుసుకుందాం. నేడు (నవంబర్ 20) బుధవారం స్టాక్ మార్కెట్‌లో ఉదయం సమయంలో ట్రేడింగ్ ఉండదు. ఈరోజున ఈక్విటీ, ఫ్యూచర్స్ అండ్ ఆప్షన్స్ (ఎఫ్ అండ్ ఓ), సెక్యూరిటీస్ లెండింగ్ అండ్ బారోయింగ్ విభాగాల్లో ఎలాంటి ట్రేడింగ్ ఉండదని నేషనల్ స్టాక్ ఎక్స్ఛేంజ్, బీఎస్ఈలు ప్రకటించాయి. అయితే మహారాష్ట్రలో ఈరోజు అసెంబ్లీ ఎన్నికల ఓటింగ్ నేపథ్యంలో ఈ మేరకు నిర్ణయం తీసుకున్నారు. ఈ నేపథ్యంలో కమోడిటీ మార్కెట్ బుధవారం ఉదయం 9 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు మూసివేయబడుతుంది.

**సాయంత్రం మాత్రం...**

అయితే సాయంత్రం సెషన్‌లో మల్టీ కమోడిటీ ఎక్స్ఛేంజ్ లో ట్రేడింగ్ కొనసాగుతుంది. ఇది సాయంత్రం 5 గంటల నుంచి రాత్రి 11:55 గంటల వరకు తెరిచే ఉంటుంది. కొన్ని వ్యవసాయ ఉత్పత్తుల క్రయవిక్రయాలు రాత్రి 9 గంటల వరకు జరుగుతాయి. ఎన్నికల సంఘం మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల తేదీలను అక్టోబర్ 15, 2024న ప్రకటించింది. ఈ క్రమంలో 288 స్థానాలకు ఒకే దశలో ఎన్నికలు జరుగుతుండగా, 4,136 మంది అభ్యర్థులు బరిలో ఉన్నారు. ఓట్ల లెక్కింపు శనివారం నవంబర్ 23, 2024న జరుగుతుంది.

**ఈరోజు బ్యాంకులకు కూడా సెలవు...**

రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా క్యాలెండర్ ప్రకారం నవంబర్ 20 న మహారాష్ట్ర అంతటా అన్ని బ్యాంకులు మూసివేయబడతాయి. అంతరాయం లేని ఆర్థిక లావాదేవీలను నిర్ధారించడానికి, యూనిఫైడ్ పేమెంట్ ఇంటర్‌ఫేస్ ప్లాట్‌ఫారమ్‌లు, ఆన్‌లైన్ బ్యాంకింగ్ వంటి డిజిటల్ బ్యాంకింగ్ సేవలు అందుబాటులో ఉంటాయని అధికారులు ప్రకటించారు.

నిన్న మార్కెట్ ఎలా ఉంది?

భారత స్టాక్ మార్కెట్లో వరుసగా ఏడు రోజు క్షీణత మంగళవారంతో ముగిసింది. సెన్సెక్స్ 239.37 పాయింట్ల లాభంతో 77,578.38 వద్ద, నిఫ్టీ-50 64.70 పాయింట్ల లాభంతో 23,472.75 వద్ద ముగిశాయి. హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్, మహీంద్రా అండ్ మహీంద్రా షేర్లు పెరగడం మార్కెట్‌ను బలపరిచింది. దేశీయ ఇన్వెస్టర్ల కొనుగోళ్లు కూడా ఇండెక్స్‌కు మద్దతునిచ్చాయి. ట్రేడింగ్ సమయంలో సెన్సెక్స్ 1,100 పాయింట్లు పెరిగింది. అయితే నిఫ్టీలోని 50 కంపెనీలలో 27 కంపెనీల షేర్లు చివరి గంటలో అమ్మకాల కారణంగా లాభాలు పరిమితమయ్యాయి.

**చివరి సమయంలో...**

కానీ ట్రేడింగ్ చివరి గంటలో రష్యా, ఉక్రెయిన్ మధ్య పెరుగుతున్న ఉద్రిక్తత కారణంగా విదేశీ పెట్టుబడిదారులు భారీ అమ్మకాల కారణంగా మార్కెట్ లాభాలను కోల్పోయింది. మంగళవారం నాటి సెషన్‌లో విదేశీ ఇన్వెస్టర్లు రూ. 3411 కోట్ల విలువైన షేర్లను విక్రయించగా, దేశీయ సంస్థాగత ఇన్వెస్టర్లు రూ.2783.89 కోట్ల విలువైన షేర్లను కొనుగోలు చేశారు. అక్టోబర్ 2024 తర్వాత విదేశీ పెట్టుబడిదారుల అమ్మకాలు నవంబర్ నెలలో కొనసాగుతాయి. నవంబర్ మొదటి పక్షం రోజుల్లో విదేశీ ఇన్వెస్టర్లు రూ.22420 కోట్ల విలువైన షేర్లను విక్రయించారు.

# రోజుకు రూ.7 డిపాజిట్‌తో నెలకు రూ.5000 పెన్షన్ మోడీ సర్కార్ అద్భుతమైన స్కీమ్




ప్రతి ఒక్కరూ తమ సంపాదన నుండి కొంత మొత్తాన్ని ఆదా చేయడానికి ప్రయత్నిస్తారు. వారి డబ్బు సురక్షితంగా ఉన్న ప్రదేశంలో పెట్టుబడి పెట్టాలని కోరుకుంటారు. అలాగే మంచి రాబడిని కూడా పొందుతారు. ఇది కాకుండా, కొంతమంది తమ వృద్ధాప్యాన్ని దృష్టిలో ఉంచుకుని పెట్టుబడి పెట్టడంతోపాటు పెట్టుబడి నుండి పదవీ విరమణ చేసిన తర్వాత ప్రతి నెలా ఒకేసారి మొత్తం లేదా పెన్షన్ పొందే పథకం కోసం చూస్తారు. ఈ సందర్భంలో, ప్రభుత్వం అటల్ పెన్షన్ యోజన చాలా ప్రజాదరణ పొందింది. దీని చందాదారుల సంఖ్య 7 కోట్లకు చేరింది. ప్రభుత్వ అటల్ పెన్షన్ యోజన పదవీ విరమణ తర్వాత ఎటువంటి ఆర్థిక సమస్యలు లేకుండా వృద్ధాప్యాన్ని సరదాగా గడపడానికి బాగా ప్రాచుర్యం పొందింది. ప్రభుత్వం పెన్షన్‌కు హామీ ఇస్తుంది. మీరు ప్రతి నెలా చిన్న మొత్తాన్ని డిపాజిట్ చేయడం ద్వారా మీ వృద్ధాప్యాన్ని ఆర్థికంగా బలోపేతం చేయవచ్చు. ప్రతిరోజూ ఒక కప్పు టీ ధర కంటే తక్కువ పొదుపు చేయడం ద్వారా మీరు ప్రతి నెలా రూ. 5000 పెన్షన్ పొందవచ్చు. ప్రభుత్వం అమలు చేస్తున్న అటల్ పెన్షన్ యోజన ద్వారా వృద్ధాప్యాన్ని హాయిగా గడపాలన్న కల నెరవేరుతుంది. ఇందులో రూ. 1,000 నుండి రూ. 5,000 వరకు పెన్షన్ పొందవచ్చు. ఈ పథకంలో పెట్టుబడికి వయోపరిమితి 18 నుండి 40 సంవత్సరాల వరకు నిర్ణయించబడింది.

**ప్రతి నెలా 5000 రూపాయల పెన్షన్**

ఈ పథకం కింద పింఛను పొందాలంటే కనీసం 20 ఏళ్లపాటు పెట్టుబడి పెట్టాల్సి ఉంటుంది. అంటే, మీకు 40 ఏళ్లు నిండి ఇంకా పెట్టుబడి పెట్టడం ప్రారంభిస్తే, మీకు 60 ఏళ్లు వచ్చిన వెంటనే మీకు పెన్షన్ రావడం ప్రారంభమవుతుంది. మీ వయస్సు 18 సంవత్సరాలు అనుకుందాం.. ఆపై ప్రతి నెలా 210 రూపాయలు డిపాజిట్ చేయడం ద్వారా పెన్షన్ పొందవచ్చు. ఈ పథకంలో రోజుకు కేవలం 7 రూపాయలు మాత్రమే. మీరు 60 తర్వాత నెలకు 5000 రూపాయల పెన్షన్ పొందవచ్చు. మరోవైపు, మీకు 1,000 రూపాయల పెన్షన్ కావాలంటే, మీరు ఈ వయస్సులో ప్రతి నెలా 42 రూపాయలు మాత్రమే డిపాజిట్ చేయాలి. మీ వయస్సును బట్టి పెన్షన్ కోసం కొంత మొత్తాన్ని ప్రతి నెల డిపాజిట్ చేయాల్సి ఉంటుందని గుర్తించుకోండి. అటల్ పెన్షన్ యోజనలో చేరడం ద్వారా భార్యాభర్తలిద్దరూ నెలకు 10 వేల రూపాయల వరకు పెన్షన్ పొందవచ్చు. మరోవైపు 60 ఏళ్లలోపు భర్త చనిపోతే భార్యకు పింఛన్ సౌకర్యం లభిస్తుంది. భార్యాభర్తలిద్దరూ మరణించినప్పుడు, నామినీకి మొత్తం డబ్బు తిరిగి వస్తుంది. ఇందులో మీ ఇన్వెస్ట్‌కు రూ.1.5 లక్షల వరకు పన్ను ఆదా చేసుకోవచ్చు.

Editor, printed and owned by Bommarboyina Venkanna, Associate Editor K Rajendra Prasad "office: Amber Nagar, Parshigutta, Secundrabad, Cell.no: 099592 36324, 9912824332